## ప్రేమించిన ప్రియుడిని పెళ్ళి చేసుకున్నందుకు ఆ రాకుమారికి వచ్చిన వింతవ్యాధి?

**ఎమ్. సోమ శేఖరాచార్యుల కథ**

# బంగారు పిచ్చుక

కుంతలదేశాన్ని విక్రమసేనుడు పరిపాలిస్తున్నాడు. విక్రమసేనుని భార్య కనకవల్లి. ఆ దంపతులకు చాలా కాలం సంతానం కలుగలేదు. ఎన్నో పూజలు, వ్రతాలు చేసారు. వారి పూజలు ఫలించాయి. కనకవల్లి గర్భం దాల్చింది. తమకు సంతానం కలుగబోతుందని విక్రమసేనుడు ఎంతగానో ఆనందించాడు.

ఒక శుభ ముహూర్తములో కనకవల్లి బాలికను ప్రసవించింది. రాకుమార్తె జన్మించిందని తెలియగానే ప్రజలు వేడుకలు జరుపుకున్నారు. విక్రమసేనుడు విరివిగా దాన ధర్మాలు చేసాడు.

విక్రమసేనునకు దుఃఖాన్ని మిగిల్చి కనకవల్లి బిడ్డ పుట్టిన పదవ రోజునే కన్ను మూసింది.

విక్రమసేనుడు కుమార్తెకు హైమవతి అని పేరు పెట్టి తల్లిలేని లోటు తెలియకుండా పెంచాడు.

హైమవతి అపురూప సౌందర్యరాశిగా రూపు దాల్చింది. హైమవతిని వివాహం చేసుకోవడానికి రాజకుమారులు ఉవ్విళ్ళూరుతుండేవారు. కానీ హైమవతి తన మనసును సైన్యాధికారి విక్రమునకు ఏనాడో అంకితం చేసింది. విక్రముడు కూడా హైమతిని గాఢంగా ప్రేమించాడు.

ఒక రోజు విక్రమసేనుడు హైమవతికి వివిధ దేశ రాజకుమారుల చిత్ర పటాలు చూపిస్తూ ఈ చిత్ర పటాలు వివిధ దేశ రాజకుమారులవి. ఈ చిత్ర పటాల్లో నీకు నచ్చిన చిత్ర పటం చూపించు. ఆ రాజకుమారునితో నీ వివాహం జరిపిస్తాను



అన్నాడు.

"నా మనసు ఏనాడో ఓ మంచి మనిషికి అర్పించాను"

"వరుణ్ణి ఎన్నుకోవడంలో ఏనాడూ నువ్వు తప్పటడుగు వేయవు. నువ్వు ప్రేమించిన వ్యక్తి ఎవరు?"

"సైన్యాధిపతి విక్రముణ్ణి నేను ప్రేమించాను. ఆయన కూడా నేనంటే

ఇష్టపడుతున్నారు''

హైమవతి మాటలు వినగానే విక్రమసేనుని కన్నులు కోపంతో ఎరుపెక్కాయి.

విక్రమసేనుడు కోపంగా హైమా! ఏమిటి నువ్వు మాట్లాడేది? మన కొలువులో సైన్యాధికారిగా పని చేసే విక్రముడినా నువ్వు ప్రేమించావు? విక్రమునితో నీకు వివాహం జరుగదు'' అన్నాడు.

హైమవతి ఏడుస్తూ 'విక్రముడ్ని తప్ప మరొకరిని నేను వివాహం చేసుకోను. మరొకరితో నా వివాహం జరిపించదలిస్తే నేను ఆత్మహత్య చేసుకుంటాను'' అన్నది.

హైమవతి కళ్ళల్లో నీరు ఏనాడూ చూడని విక్రమసేనుడు ఆమె ఏడవడంతో బెంబేలు పడిపోయి నువ్వు కోరినవానితోనే నీ వివాహం జరిపిస్తాను. ఏడవకు నువ్వు ఏడ్చి ముసలి తండ్రిని కంగారు పెట్టకు. ఏదీ ఒక్కసారి నవ్వు'' అన్నాడు.

హైమవతి నవ్వడంతో విక్రమసేనుడు తృప్తిపడి తన గదిలోనికి వెళ్ళాడు.

ఆ రాత్రి

విక్రమసేనుడు హంసతూలికా తల్పంపై విశ్రమించాడన్న మాటేగానీ అతనికి నిద్ర పట్టడం లేదు.

తమ కొలువులో సైన్యాధికారిగా పనిచేసే విక్రముడ్ని హైమవతి ప్రేమించటమా? వారిరువురికి వివాహం జరిపిస్తే ఇరుగు పొరుగు రాజ్యాధినేతలు ఏమనుకుంటారు? అన్న ప్రశ్నలు అతడ్ని కలవర పెడుతున్నాయి.

ఎవరేమనుకున్నా హైమవతి సుఖమే తనకు ముఖ్యం. హైమవతి ప్రేమించిన విక్రమునితో ఆమెకు వివాహం జరిపించడమే తన కర్తవ్యంగా నిర్ణయించుకుని నిద్రాదేవి ఆహ్వానించడంతో ఆమె ఒడిలో వాలిపోయాడు విక్రమసేనుడు.

* * *

విక్రముడు హైమవతిని వివాహం చేసుకోడానికి అభ్యంతరం చెప్పకపోవడంతో విక్రమసేనుడు ఆస్థాన జ్యోతిష్కుడ్ని ముహూర్తం నిర్ణయించమన్నాడు.

ఆస్థాన జ్యోతిష్కుడు నిర్ణయించిన ముహూర్తానికే వివాహం జరిపించడానికి సంకల్పించాడు విక్రమసేనుడు.

ఆ రోజే హైమవతి వివాహం.

కళ్యాణవేదిక రంగు రంగుల పూలతో అలంకరించారు. వివిధ దేశ రాజులు హైమవతి వివాహం జూసేందుకు వచ్చి ఉన్నతాసనాలలో ఆశీనులయ్యారు. బ్రాహ్మణోత్తములు మంత్రాలు చదువుతున్నారు.

విక్రముడు పెళ్ళికుమారునిగా కళ్యాణ మంటపంలో కూర్చున్నాడు. హైమవతి తల దించుకుని విక్రమునికి ప్రక్కన కూర్చున్నది.

విక్రముడు హైమవతి మెడలో తాళి కట్టేందుకు లేచి నిల్చున్నాడు. హైమవతి గట్టిగా కేక పెట్టి వెనకకు పడిపోయింది.

విక్రముడు ఆతృతగా హైమవతిని తన

ఒడిలో పడుకోబెట్టుకుని ఆమెకుతెలివి రప్పించాలని చేయవలసిన ప్రయత్నాలుచేసాడు. కానీ లాభం లేకపోయింది.

చెలికత్తెలు హైమవతిని హంసతూలికా తల్పంపై పరుండబెట్టారు.

ఆస్థాన వైద్యుడు హైమవతిని పరీక్షించి మహా రాజా రాజకుమార్తెకు చిత్రమైన వ్యాధి సోకింది. ఈ వ్యాధి వచ్చిన వారు రెండు సంవత్సరములపాటు తెలివిలేక పడివుంటారు. రెండు సంవత్సరాలు అయిన తర్వాత చనిపోతారు. ఈ వ్యాధికి మందు లేదు'' అన్నాడు.

ఆస్థాన వైద్యుని మాట విక్రమసేనుడ్ని కృంగదీసింది. మరొక మాట మాట్లాడలేదు. అచేతనంగా ఆసనంలో కూలబడ్డాడు.

విక్రముడు ఆస్తాన వైద్యుడ్ని ఈ వ్యాధి మరి తగ్గదంటారా'' అడిగాడు.

ఆస్థాన వైద్యుడు ''వ్యాధి తగ్గడానికి ఒకే ఒకమార్గం వుంది. ఈ వ్యాధి వచ్చినవారికి బంగారుపిచ్చుకను తెచ్చి దానిని చంపి ఆ రక్తంతో వీరి శరీరానికి రాస్తే తెలివి వస్తుందని గ్రంథాల్లో వున్నది'' అన్నాడు.

విక్రముడు బంగారుపిచ్చుక ఎక్కడ వుంటుందో చెప్పండి అన్నాడు.

''బంగారు పిచ్చుక ఎక్కడ వుందో గ్రంథాలలో చెప్పలేదు''

విక్రముడు విక్రమసేనునితో బంగారుపిచ్చుకను తీసుకువచ్చి రాజకుమార్తెకు తెలివి రప్పిస్తాను. మీరు అనుజ్ఞ ఇస్తే ఈ రోజే బయలుదేరుతాను'' అన్నాడు.

విక్రమసేనుడు తన అంగీకారం తెలియచెప్పడంతో బంగారుపిచ్చుకను తీసుకు వచ్చేందుకు బయలుదేరాడు విక్రముడు.

* * *

విక్రముడు కీకారణ్యం గుండా ప్రయాణం చేస్తున్నాడు.

పక్షులు గూళ్ళకు అడవి జంతువులు తమ స్థావరాలకు చేరుకుంటున్నాయి.

ఆ రోజు అమావాస్య కావడంతో గాఢంధకారం వ్యాపించి వుంది. విక్రముడు



## అద్దె

నాలుగు నెలల అద్దె బాకీవున్న పరాంకుశం ఇంటాయన చేతిలో ఓనెల అద్దె 60 రూపాయలు మాత్రమే పెట్టాడు.

''నాలుగు నెలల అద్దె బాకీ వుండి బోడి 60 రూపాయలి స్తున్నావేంటి?'' కోపంగా అన్నాడు ఇంటాయన.

''మాట్లాడకుండా తీసుకోవడం మంచిది. ఆ వంటింటి తలుపులు అమ్మకపోతే ఆ అరవై రూపాయలు కూడా వచ్చేవి కావు!'' చెప్పాడు పరాంకుశం.

—జంగాల అజయ్‌కుమార్
(గుంటూరు)

ముందుకు ప్రయాణించలేక తన గుర్రాన్ని మర్రి చెట్టుకు కట్టి ఆ చెట్టు క్రింద విశ్రమించాడు.

ఒక వృద్ధుడు విక్రముడ్ని లేపి తన ఇంటికి అతిథిగా రమ్మన్నాడు.

విక్రముడు అతడ్ని ఆశ్చర్యంగా చూస్తూ ఈ కీకారణ్యంలో మీకు కుటీరం వుందా అడిగాడు.

వృద్ధుడు మీ వంటి బాటసారులకు ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశ్యంతో ఈ అరణ్యంలో కుటీరం వేసుకుని బాటసారులకు నా చేత నైన సాయం చేస్తున్నాను'' అన్నాడు.

విక్రముడు మరొక మాట మాట్లాడక గుర్రాన్ని నడిపించుకుంటూ వృద్ధుని వెంట బయలుదేరాడు.

ఇద్దరూ కుటీరం చేరుకున్నారు.

వృద్ధుడు తుంగచాప పరిచి దీని మీద విశ్రాంతి తీసుకో. క్షణంలో వంట చేస్తాను అన్నాడు.

విక్రమునికి వృద్ధునిపై అనుమానం కలిగింది. అయినా తన అనుమానాన్ని బయటకు వ్యక్తం చేయకుండా తుంగ చాప మీద పడుకున్నట్టు నటించసాగాడు.

విక్రముడు గాఢ నిద్రలో వున్నట్టు భావించి వృద్ధుడు పదునైన కత్తితో విక్రముడ్ని కొట్టాడు. వృద్ధుని చేష్టల్ని కనిపెడుతున్న విక్రముడు తృటిలో ఆ దెబ్బను తప్పించుకున్నాడు.

విక్రముడు వృద్ధుని చేతిలోని కత్తిని ఎగురుగొట్టి ఆ కత్తితోనే వృద్ధుని తల నరికాడు. వృద్ధుని స్థానంలో గంధర్వ పురుషుడు ప్రత్యక్ష మయ్యాడు.

విక్రముడు ఎవరు మీరు ఈ విధంగా మానవుల్ని చంపడానికి కారణం? అడిగాడు.

"నేను చిత్రగ్రీవుడనే గంధర్వుడ్ని. ప్రతి సాయంకాలం మానవరూపంలో భూలోక సంచారం చేయడం నాకు అలవాటు. ఎప్పటిలాగే ఆ రోజు కూడా భూలోక సంచారం చేస్తూ ఒకచోట తపస్సు చేసుకుంటున్న మునీశ్వరుడ్ని చూశాను. అతని చేత నరమాంసం తినిపించాలన్న కోరిక నాకు కలిగింది. చనిపోయిన మానవ కళేబరాన్ని వండి అతని ఎదుట పెట్టాను.

తపస్సు ముగించిన మునీశ్వరునితో మహామహావా మీ గురించి ప్రత్యేకంగా వండాను. స్వీకరించండి అన్నాడు.

మునీశ్వరుడు తన గురించి వండి తెచ్చినందుకు నన్ను మెచ్చుకుని నరమాంసం ఆరగించా డు. మునీశ్వరుడు నర మాంసం తిన్న వెంటనే నేను బిగ్గరగా నవ్వుతూ నా అసలు రూపు చూపించాను. దివ్య దృష్టితో విషయం తెలుసుకుని మునీశ్వరుడు కోపంగా గంధర్వా తపోనిధులమైన మా చేతనే నువ్వు నరమాసం తినిపిస్తావా నువ్వు మానవునిగా జన్మించి మానవులనే చంపి తింటుందు. మామూలుగా మానవులు తినే ఆహారం నీకు పనికిరాదు. మానవులే నీకు ఆహారం. మానవులు కంటపడని రోజున ఆకలితో మాడు అని శపించాడు.

నేను శాప విమోచనం తెలుపమని పరివిధాల ప్రార్థించాను.

మునీశ్వరుడు "ఒక క్షత్రియ యువకుడు నీ మోసపు మాటలు నమ్మక విన్ను ఒక కంట కనిపెట్టి చంపుతాడు. అప్పుడే నీకు శాపవిమోచనం!! అని శాపవిమోచనం తెలిపాడు. నేటి వరకూ ఎందరో మానవుల్ని చంపి తిన్నాను. నెటికి నీ వల్ల నాకు శాప విమోచనం కలిగింది. నీకు ప్రత్యుపకారం చేయడానికి సిద్ధంగా వున్నాను" అంటూ తన వృత్తాంతం చెప్పాడు చిత్రగ్రీవుడు

విక్రముడు చిత్రగ్రీవునకు అన్ని విషయాలు చెప్పి బంగారు పిచ్చుక స్థానం చెప్పమన్నాడు.

చిత్రగ్రీవుడు విక్రమా నువ్వు చెప్పిన బంగారు పిచ్చుక తూర్పు దిక్కున పాతిక యోజనాల దూరంలో వుంది. అక్కడకు వెళ్ళడం చాలా శ్రమతో కూడిన పని. ఈ ఉంగరం నీ వ్రేలికి వుంటే ఆ బంగారు పిచ్చుక నీ వశం అవుతుంది. నీకు శుభం కలుగుతుంది అంటూ ఉంగరం విక్రమునకిచ్చి అదృశ్యమయ్యాడు.

విక్రముడు ఆ రాత్రి ఆ కుటీరంలోనే వుండి మరునాడు ప్రొద్దుట ప్రయాణం చేయడానికి నిర్ణయించుకున్నాడు.

సూర్య కిరణాలు విక్రముని మీద ప్రసరించడంతో విక్రముడు లేచి కాలకృత్యాలు తీర్చుకుని గుర్రాన్ని తూర్పు దిక్కుకు పరుగెత్తించాడు.

* * *

కొంత మంది ఆటవికులు విక్రముని గుర్రాన్ని అటకాయించారు. ఆటవికులు మహా భయంకరంగా వున్నారు. వారు పులి చర్మాల్ని ధరించి కోడి ఈకల కిరీటాల్ని ధరించారు. కొందరు ఆటవికుల చేతులలో గండ్ర గొడ్డళ్ళు మరి కొందరి చేతుల్లో బల్లాలు వున్నాయి.

విక్రముడ్ని చూడగానే ఆటవికులు సంతోషంతో గెంతుతూ కేకలు పెట్టసాగారు.



## జనాభా కబుర్లు

పెరుగుతోంది ప్రపంచ జనాభా ఇది అందరినీ కలవరపెడ్తున్న సమస్య. ఇంకో పదిహేను సంవత్సరాలలో ప్రపంచ జనాభా 620 కోట్లకు పెరుగుతుందని ఈ మధ్యనే జరిగిన ప్రపంచ సర్వే చెప్తోంది. 1970లో ఉన్న 370 కోట్ల జనాభా ప్రస్తుతం 500 కోట్లకు పెరిగింది. అయితే దురదృష్టవశాత్తూ పెరుగుతున్న జనాభాలో 90 శాతం పేద దేశాలలోనే నట. మరొక ముఖ్యమైన విషయం 2035వ సంవత్సరానికల్లా మనదేశ జనాభా చైనా జనాభానుమించి ప్రపంచంలో అత్యధిక జనాభా కల్గి ఉన్న దేశంగా భాసిల్లగలదని అంచనా!

ప్రస్తుతం అధికంగా జనాభాను కల్గివున్న దేశాల వరుస ఇలా ఉంది. చైనా, ఇండియా, రష్యా, అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, జపాన్, నైజీరియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు.

—జూపిటర్

విక్రముడు వారిని ఎదుర్కొన్నాడు. విక్రముని దాటికి ఆటవికులు ఒక్కొక్క అడుగు వెనుకకు వేయసాగారు.

ఒక ఆటవికుడు వెనుక మాటుగా వచ్చి విక్రముని తలమీద కొట్టాడు. ఆటవికుడు కొట్టిన దెబ్బకు విక్రముడు స్పృహతప్పి పడిపోయాడు.

స్పృహ తప్పిన విక్రముడ్ని ఓ ఆటవికుడు భుజాన వేసుకుని నడువసాగాడు. తన యజమానిని ఆటవికులు బలవంతంగా తీసుకు వెళ్తుండటంతో గుర్రం సకిలిస్తూ వారి వెనుకనే పరుగెత్తింది.

ఆటవికులు స్పృహ తప్పిన విక్రముడ్ని తమ నాయకుని కెదురుగా పెట్టారు.

ఓ ఆటవికుడు "దేవరా ఈ యువకుడు మహా బలశాలి. మేము ఇతడ్ని ఎదిరించలేక దొంగ దెబ్బ కొట్టి మీ దగ్గరకు తీసుకు వచ్చాము'' చెప్పాడు తమ నాయకునితో.

ఆటవిక నాయకుడు ''ఏదో ఒక విధంగా ఒక క్షత్రియుడ్ని తీసుకు వచ్చారు. వంద మంది క్షత్రియ యువకుల్ని బలి ఇస్తే కులదేవత నేమ కోరినకోరికలు తీరుస్తుంది. ఈ క్షత్రియ యువకుడు నూరవవాడు. వీడిని బలిఇస్తే కులదేవత నా కోరికలు తీరుస్తుంది. అంటూ బిగ్గరగా నవ్వి ఆటవిక మాంత్రికునికేసి తిరిగి బలి కార్యక్రమం నిర్వహించమన్నాడు.

విక్రమునకు మెల్ల మెల్లగా స్పృహ వచ్చింది.

ఆట వికులు విక్రముడ్ని ఒక స్తంభానికి కట్టారు.

ఆటవిక మాంత్రికుడు విక్రముని ముందర మనిషి బొమ్మను బొగ్గుతో చిత్రించి ఆ బొమ్మ మీద పసుపుకుంకుమలుచల్లి అడవి పంది రక్తంతో ఆ బొమ్మ మీద చల్లాడు.

ఆటవిక మాంత్రికుడు ఆటవికులతో ఆ క్షత్రియ యువకుడ్ని బలికి సిద్ధం చేయండి అన్నాడు.

ఆటవికులు విక్రముడ్ని విముక్తుడ్ని చేసి అతని నుదుటున కుంకుమ బొట్టు పెట్టి కులదేవత విగ్రహం దగ్గరకు తీసుకు వచ్చారు.

ఆటవిక మాంత్రికుడు ఆజ్ఞాపించగానే విక్రముని కాళ్ళు చేతులు కట్టి చదునైన బండరాయి మీద పడుకోబెట్టారు.

ఆటవిక నాయకుడు బలి ఖడ్గం పట్టుకుని విక్రముణ్ని బలి ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు.

ఇంతలో ఆకాశంలో దట్టంగా మేఘాలు కమ్ముకున్నాయి. చూస్తుండగానే కుండపోతగా పెద్దపెట్టున వర్షం కురవ సాగింది.

ఆటవిక మాంత్రికుడు నాయకునితో నాయకా ఈ యువకుడు బలికి పనికి రాడని నా అనుమానం. అందుకే పెద్ద పెట్టున వర్షం పడి పూజా కార్యక్రమాలు నాశనం అయ్యాయి అన్నాడు.,

ఆట విక నాయకుడు మండిపడుతూ విక్రముని శిరస్సు ఖండించబోయాడు.

కులదేవత మాటలు వినిపించడంతో బలి ఖడ్గాన్ని క్రిందకుజార విడిచాడు.

కులదేవత మూర్ఖుడా వంద మంది క్షత్రియ యువకుల్ని బలిఇస్తే కోరికలు

తీరుస్తావని ఎవరు చెప్పారు. ఇంత కాలం నీ ఆగడాలను సహించాము. నువ్వు బలి ఇచ్చిన క్షత్రియ యువకుల్ని బ్రతికిస్తున్నారు. ఇక మీదట ఎవరైనా నాకు బలి ఇవ్వచూస్తే నీ తల వేయి చెక్కలవుతుంది" అన్నది.

తొంభై తొమ్మిది మంది క్షత్రియ యువకులు బ్రతికారు.

ఆ దృశ్యాన్ని చూసి ఆటవిక నాయకుడు కుల దేవత విగ్రహం ముందు మోకరిల్లి తల్లీ వంద మంది క్షత్రియ యువకుల్ని బలి ఇస్తే నా కోరికలు తీరుస్తావనే ఆశతో అన్నెం పున్నెం ఎరుగని క్షత్రియ యువకుల్ని బలి ఇచ్చాము. నీ దయ వల్ల వారు తిరిగి బ్రతికారు. ఇకమీదట నేను సన్మార్గంలో నడుస్తానని ప్రమాణం చేస్తున్నాను అని క్షత్రియ యువకులవైపు తిరిగి మీ రాజ్యాలకు మీరు వెళ్ళండి అన్నాడు.

ఆటవిక నాయకుడు విక్రమునికి కట్లు విప్పాడు.

గుర్రం సకిలిస్తూ విక్రముని దగ్గరకు వచ్చింది. విక్రముడు దాని మీద కెగిరి కూర్చున్నాడు. యజమాని సంకేతం అందడంతో గుర్రం పరుగు లంకించుకుంది.

* * *

విక్రముడు అలా ఎంత సేపు ప్రయాణం చేసాడో అతనికే తెలియదు.

సూర్యుడు నిప్పులుకురిపిస్తున్నాడు.

విక్రమునకు దాహం వేయడంతో సరోవరం వైపు గుర్రాన్ని నడిపించాడు. విక్రమునితోబాటు గుర్రం కూడా దాహం తీర్చుకుంది. విక్రముడు కాసేపు విశ్రాంతి తీసుకోదలచి మర్రి చెట్టు నీడన విశ్రమించాడు.

దట్టంగా చెట్లతో వ్యాపించి వున్న ఆ కీకారణ్యంలో కూడా సూర్య కిరణాలు ప్రసరిస్తూ భరింప శక్యంకాని వేడిగా వుంది.



విక్రమునకు మగతగా నిద్ర పట్టింది. కొన్ని వందల పిచ్చుకలు తన ప్రక్క నుండి ఎగురుతూ సరోవరందగ్గరకు వెళ్తుండటంతో విక్రమునకు తెలివి వచ్చి వాటి కేసి చూశాడు. ఏ బంగారు పిచ్చుక గురించి తను బయలు దేరాడో ఆ పిచ్చుక వాటి మధ్య కనిపించడంతో విక్రముడు ఉత్సాహంగా సరోవరం దగ్గరకు వెళ్ళాడు. విక్రముడు సరోవరం దగ్గరకు వచ్చిన వెంటనే పిచ్చుకలన్నీ ఒక్కసారి ఎగిరిపోయాయి. ఆకాశ మార్గానవెళ్తున్న పిచ్చుకలనుచూస్తూ గుర్రం మీద వాటిని అనుసరించాడు విక్రముడు.

మూడు యోజనాల దూరంవరకూ వాటిని అనుసరిస్తూ వెళ్ళగలిగాడు విక్రముడు. అక్కడి నుండి ఆ పిచ్చుకలు ఎటు వెళ్ళాయో విక్రమునకు అంతుబట్టలేదు.

బంగారుపిచ్చుక వుందో లేదోనని కలవ రపడుతున్న విక్రమునకు ఆ బంగారుపిచ్చుకే కనిపించడంతో కాస్త స్థిమితం పడి ఏవిధంగానైనా ఆ బంగారు పిచ్చుకనుహస్తగతం చేసుకోవాలనే నిర్ణయించుకున్నాడు.

విక్రమునకు ఒక కుటీరం కనిపించింది. విక్రముడు ఆ కుటీరం దగ్గరకు వెళ్ళాడు. కుటీరం తలుపులు బోర్లా తెరిచి వున్నాయి.

మానవుని తల మిగిలిన శరీర భాగమంతా శిలా రూపంలో వున్న మునీశ్వరుడ్ని చూడగానే విక్రమునికి ఒళ్ళు జలదరించింది.

విక్రముడు మునీశ్వరుని దగ్గరకు వెళ్ళి మహానుభావా మీరు ఎందువల్ల ఈ విధంగా అయినారో చెప్పండి అన్నాడు.

మునీశ్వరుడు ఓ సారి నిట్టూర్చి ఈ విధంగా చెప్పాడు.

ఈ అరణ్యంలో కుటీరం వేసుకుని శిష్యులతో ప్రశాంత జీవనం సాగిస్తున్నాను. నాకు వచ్చిన విద్యలన్నీ శిష్యులకు నేర్పాను. నా దగ్గర విద్యలు నేర్చుకున్న శిష్యులందరూ గురు దక్షిణలు సమర్పించుకుని వెళ్ళిపోయారు.

ఒక రోజు నేను తపస్సమాధిలో వుండగా ఒకవ్యక్తి వచ్చి నా ఎదురుగా కూర్చున్నాడు. నేను కళ్ళు తెరిచి అతడ్ని చూసి ఎవరునువ్వు అడిగాను దానికతను తన పేరు కాల భైరవుడని విద్యలు నేర్పమని ప్రాధేయపడ్డాడు. నేను అందుకు అంగీకరించి కాలభైరవునకు అన్ని విద్యలూ నేర్పాను. ఆ తర్వాత తెలిసింది వాడు క్షుద్ర విద్యలు కైవసం చేసుకున్న మాంత్రికుడని. ఎందుకు నా దగ్గర మోసంతో విద్యలు నేర్చుకున్నావు అని అడిగాను. దానికి కాలభైరవుడు క్షుద్ర విద్యల్లో నన్ను మించినవాడు లేడు. క్షుద్ర విద్యలే కాదు మామూలు విద్యలు కూడా నేర్చుకోవ టానికి నిన్ను మోసం చేసాను. నాకు విద్యలు నేర్పినందుకు గురు దక్షిణగా స్వీకరించు అంటూ నన్ను ఈ విధంగా చేసి వెళ్ళిపోయాడు''

''మునీశ్వరా! గురుద్రోహం చేసిన ఆ ద్రోహి ఎక్కడ వున్నాడో చెప్పండి వాడ్ని తీసుకు వచ్చి మీ పాదాల దగ్గర పడేస్తాను''

"ఆ గురుద్రోహి ఏవాడో ఒక క్షత్రియ యువకుని చేతిలో మరణించాడు. నీకు సాధ్యమైతే నన్ను మామూలు మనిషిని చేయి"

"ఏం చేస్తే మీరు మామూలు మనిషి అవుతారు?"

"బంగారు పిచ్చుకను నా శిరస్సుకు తాకిస్తే నేను మామూలు మనిషి అవుతాను"

"మహాత్మా నేను బయలుదేరినది కూడా ఆ బంగారుపిచ్చుకను కైవసం చేసుకోవడానికే-ఇంతకు మునుపే వందల సంఖ్యలో వున్న పిచ్చుకల్లో ఆ బంగారు పిచ్చుకను చూశాను. ఈ సమీపం దగ్గరకు వచ్చే సరికి అవి ఎటు వెళ్ళాయో నా కంటికి కనిపించ లేదు"

ఇక్కడకు సమీపంలోనే ఆ పిచ్చుకల స్థావరం వుంది. ఈ గదిలో ఆ మూలన వున్న ఖడ్గాన్ని నువ్వు ధరిస్తే స్థావరంలోనికి నిరాటంకంగా వెళ్ళగలుగుతావు అన్నాడు మునీశ్వరుడు.

విక్రముడు ఖడ్గాన్ని ధరించి మునీశ్వరునికి నమస్కరించి బంగారు పిచ్చుకను తీసుకు వచ్చేందుకు ముందుకు కదిలాడు.

* * *

విక్రముడు ఖడ్గాన్ని ధరించటంవల్ల నిరాటంకంగా పిచ్చుకల స్థావరంలోనికి ప్రవేశించగలిగాడు.

విక్రముడు నడుస్తుంటే పిచ్చుకలన్నీ ఒదిగొదిగి దారి నిచ్చాయి.

విక్రముడు బంగారు పిచ్చుక దగ్గరకువెళ్ళాడు. మహిమగల ఉంగరం వ్రేలికి ఉండడంవల్ల బంగారు పిచ్చుక వచ్చి విక్రముని భుజం మీద వ్రాలింది.

విక్రముడు వెనుదిరిగాడు. బంగారుపిచ్చుక విక్రముని భుజం మీద వుండటంతో మిగిలినపిచ్చుకలు విక్రముడ్ని అనుసరించాయి.

విక్రముడు రెండు రోజుల ప్రయాణం చేసి మునీశ్వరుని కుటీరం చేరుకున్నాడు.

బంగారు పిచ్చుకను మునీశ్వరుని శిరస్సుకు తాకించాడు. మునీశ్వరుడుమామూలు మనిషి

## ఆపరేషన్



హార్ట్ స్పెషలిస్ట్ దగ్గర కొచ్చాడు పేషెంట్ పాపారావ్...

"ఆపరేషన్ చేయడానికి మీరు మరీ ఎక్కువ రేటు చెబుతున్నారు డాక్టర్... అదే పక్కవీధి డాక్టరైతే వందరూపాయలు తక్కువకే చేస్తాడు' అన్నాడు డాక్టర్‌తో

"అది నిజమేనయ్యా... మా క్లినిక్‌లో అయితే ఆపరేషన్ తర్వాత శవాన్ని కాల్చే బాధ్యత మేమే వహిస్తాము... ఆ డాక్టర్ దగ్గర ఈ సదుపాయం లేదుగా?" విసుక్కున్నాడు డాక్టర్...

—పి.వి.నరసింహదాసు (విజయనగరం)

అయ్యాడు.

మునీశ్వరుడు విక్రమునితో నీ వలన నేను మామూలు మనిషిని అయ్యాను. నీకు శుభం కలుగుతుంది. వెళ్ళిరా" అన్నాడు.

విక్రముడు బంగారు పిచ్చుకతో తన రాజ్యానికి బయలుదేరాడు. మిగిలిన పిచ్చుకలు విక్రముడ్ని అనుసరించాయి.

కొన్ని రోజులు ప్రయాణం చేసి విక్రముడు తన రాజ్యం చేరుకున్నాడు.

విక్రముని భుజం మీద వున్న బంగారుపిచ్చుకను చూసి ప్రజలు సంతోషంతో పెద్దపెట్టున హర్ష ధ్వానాలుచేశారు.

విక్రముడు ప్రజలకు నమస్కరించాడు.

మేడలపైన నుండి కొంత మంది స్త్రీలు విక్రముని మీద పూలు జల్లారు.

విక్రముడు బంగారు పిచ్చుకతో వచ్చినట్లు తెలుసుకున్న విక్రమ సేనుడు కోట ద్వారం దగ్గర ఎదురు చూస్తు నిల్చున్నాడు.

విక్రముడు కోట ద్వారం దగ్గరకు వచ్చేసరికి విక్రమసేనుడు ఎదురు వచ్చి కౌగలించుకున్నాడు.

విక్రముడు మహారాజా కాలయాపన మంచిది కాదు హైమవతి దగ్గరకుపదండి అన్నాడు.

అందరూ హైమవతి గదిలోనికి వెళ్ళారు.

హైమవతి చలనం లేకుండా హంసతూలికాతల్పంపై వున్నది.

విక్రముడు భుజంపై వున్న బంగారు పిచ్చుకను చేతుల్లోనికి తీసుకుని కత్తితో దాని పీక కోశాడు.

రక్తం ఒక్కసారిగా పైకి చిమ్మింది. బంగారు పిచ్చుక రక్తాన్ని హైమవతి శరీరానికి రాశాడు విక్రముడు.

హైమవతి నిద్ర నుండి లేచినట్లుగా లేచి కూర్చున్నది.

బంగారు పిచ్చుక కళేబరం చూస్తుండగానే దివ్య వనితగా మార్పు చెందింది. మిగిలిన పిచ్చుకలు ప్రజలుగా మారారు.

ఆ దృశ్యాన్ని చూడగానే అందరూ ఆశ్చర్య చకితులైనారు.

విక్రముడు మీరందరూ పిచ్చుకలుగా మారటానికి కారణం అడిగాడు.

విక్రముని ప్రశ్నకు ఆ వనిత తన వృత్తాంతం ఈ విధంగా చెప్పింది.

నా పేరు రత్నప్రభ. మూడు వందల సంవత్సరాల క్రితం నేను మరాళ ద్వీపాన్ని పరిపాలిస్తుండేదాన్ని. వీరు అందరూ నా ద్వీపంలోని ప్రజలు. ఒకసారి నేను నిండు కొలువులో వున్నప్పుడు ఒక మునీశ్వరుడు కొలువుకు వచ్చాడు. మునీశ్వరులంటే నాకు ఏ మాత్రం గౌరవం వుండేదికాదు. అందువల్ల ఆ మునీశ్వరుడ్ని చూసికూడా నేను లేచి స్వాగతం చెప్పలేదు. నేనుపెంచే పిచ్చుకను ఆ మునీశ్వరుని మీదకు వదిలాను. పిచ్చుక మునీశ్వరుడ్ని ముక్కుతో పొడిచింది.

మునీశ్వరుడు కోపంగా"ద్వీపానికి రాణివని గర్వంతో విర్రవీగుతున్నావు. మునీశ్వరుడ్ని ఆదరించలేదు సరికదా నువ్వు పెంచే పిచ్చుకను నా మీదకు వదిలావు. నువ్వు బంగారుపిచ్చుకగాను, నీ ప్రజలు పిచ్చుకలుగాను మారిపొండి అని

శపించాడు.

ఆ మునీశ్వరుడు ఎంతటి మహిమాన్వితుడో అప్పటికి గానీ నాకుతెలిసి రాలేదు. వెంటనే నేను మునీశ్వరుని పాదాలపై బడి శాపవిమోచనం తెలుపమని ప్రార్థించాను.

మునీశ్వరుడు శాంతించి " మూడు వందల సంవత్సరాల తర్వాత ఒక రాజ కుమార్తె శరీరానికి నీ రక్తం రాస్తాడు ఓ క్షత్రియ యువకుడు. ఆ రాజకుమార్తె శరీరానికి బంగారు పిచ్చుక రూపంలో వున్న నీ రక్తం రాసిన వెంటనే మీ కందరుకూ శాపవిమోచనం కలుగుతుంది. గ్రంథాలలో బంగారు పిచ్చుక రక్తం స్పృహ తప్పి పడిపోయినవారి శరీరానికి రాస్తే తెలివి వస్తుంది అవి వ్రాసాము. అవి శాప విమోచనం తెలిపి వెళ్ళి పోయాడు. నేటికి మాకు శాపవిమోచనం కలిగింది. ఇహ మేము మా ద్వీపానికి వెళ్తాం''

విక్రమసేనుడు ''మీరు మా అమ్మాయి వివాహం చూసి వెళ్ళండి'' అన్నాడు.

రత్నప్రభ అందుకు అంగీకరించి హైమవతి విక్రముల వివాహం చూసి వారివి దీవించి తన ప్రజలతో మరాళ ద్వీపానికి బయలుదేరింది.

విక్రమసేనుడు రత్నప్రభకు ఎన్నో కానుకలు సమర్పించాడు.

కుంతల దేశ ప్రజలు రత్నప్రభకు ఘనంగా వీడ్కోలుచెప్పారు.

❀

